# కన్యారాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

**ఆగస్టు 24-సెప్టెంబరు 23 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.**

**2013 : జనవరి-** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది. ఆదరించిన వారే మీ వైరి వర్గానికి బలం అవుతారు. కొన్ని విషయాలు వ్యవహారాలు స్థబ్ధతగా ఉండటానికి కారణం హిత,సన్నిహిత వర్గంలో బేధాభిప్రాయాలే కారణం. చేయని శ్రమకు ఇతరులు మీకంటే అధికంగా లాభ పడడం వైరాగ్యానికి, కోపానికి కారణం అవుతుంది. విదేశీ కరన్సీ వస్తుంది. కొన్ని మార్గాలు, పద్ధతులు అనుసరించడం ఇష్టం లేక మీకు మీరుగా కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. కొన్ని ఆరోపణలకు లిఖిత పూర్వకంగా సుదీర్ఘ వివరణ ఇస్తారు. మీరు ఎంచుకొని ప్రశ్నించిన వాటికి జవాబులు ఇతరుల దగ్గర ఉండవు. వ్రాతలో మీకున్న ప్రావీణ్యం అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. మీరు నమ్ముకున్న వ్యక్తులు మీ ధనాన్ని, మీ పేరును దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. విందులు, వినోదాలలోపాల్గొంటారు. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి దేవీ పూజ చేయండి.

**2013 : ఫిబ్రవరి :-** ఆర్థిక లావాదేవీలు ఆశించని రీతిలో చికాకు కలిగిస్తాయి. సాంకేతిక విద్యలపై దృష్టి సారిస్తారు. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురుకాగలవు. వాహనం, స్థలాల కొనుగోలు యత్నాలు ఫలించవు. దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఆరోగ్యసమస్యలు ఏర్పడినా అధిగమిస్తారు. ఈమాసం నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్ళదీస్తారు. చిన్న నాటి మిత్రులను కలుసుకుని సహాయం పొందుతారు. సోదరుల, సన్నిహితులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ప్రతి రోజు నాగసింధూరం ధరించుట మంచిది. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. మిత్రులను కలుసుకుని ముఖ్యసమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు పరిష్కారం కాగలవు. సంఘంలో గౌరవం లభిస్తుంది. సమీప బంధువులతో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తారు. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. మాసాంతంలో వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

www.mulugu.com

**2013 : మార్చి :-** వృత్తి, వ్యాపారములకు,ఆర్థిక స్థితి అనుకూలిస్తుంది. విదేశీ వ్యవహారములు, స్పెక్యులేషన్స్, విద్యా సంబంధితమైన వ్యాపారములు అనుకూలముగా ఉండి, లాభముల దిశలో నడుస్తాయి. ఉద్యోగులకు ప్రమోషన్స్ అనుకూల బదిలీలు, ప్రాదాన్యతలు పెరుగుట వంటివి జరుగుతాయి. కాంట్రాక్ట్ వ్యాపారములు, నూనె, అపరాలు,ధాన్య వ్యాపారములు బాగుంటాయి. కుటుంబ పరమైన అభివృద్ధిని సాధిస్తారు. మనశ్శాంతి లభిస్తుంది. వాహన సౌకర్యము, తత్సంబంధిత వ్యాపార వ్యవహారములు సానుకూల మగును. నిర్వహిస్తున్న సంస్థలు అభివృద్ధి పథములో నడుస్తాయి. నైతిక బాధ్యతలకు, శుభ కార్యములకు మీ పొదుపు చేసిన ధనమును వెచ్చిస్తారు. చట్ట నిబద్ధతలేని వ్యాపారులతో, తత్సంబంధమైన వ్యక్తులతో పరిచయమునకు స్వస్తి చెబుతారు. క్రమశిక్షణ మంచి మార్పులకు దారి తీస్తుంది. నాగసింధూరం ధరించి, అష్టమూలికా గుగ్గిలంతో నిత్యం ధూపం వేయడం వలన మేలు జరుగుతుంది.

**2013 : ఏప్రిల్ :-** కొంతమందితో ఏకాంత చర్చల వలన చేపట్టిన కార్యక్రమములు ఫలవంతమౌతాయి. కొన్నిత్యాగములకు, వెనుకాడరు. ఆశ్రమములను, యాత్రా స్థలములను సందర్శిస్తారు. పార్టీలకు, సమావేశములకు హాజరౌతారు. ప్రతిపాదనలు,సలహాలు, అభ్యర్థనలు ఆర్థికముగా ఇబ్బందిని పెడతాయి. చందాలు, విరాళములు, పన్నులు మొదలగు వాటి విషయములలో ఒత్తిడి ఉండగలదు. మిత్రుల సలహాలు సంప్రదింపులు సంతాన విద్యా విషయములకు ఉపయుక్తము అవుతాయి. విద్యా ఉద్యోగ విషయములు విదేశీ ప్రయత్నములు సానుకూల పడతాయి. మిత్రులతో, పర్యటనలు, చర్చలు లాభిస్తాయి. గృహోపకరణ వస్తువులకు ధనము వెచ్చిస్తారు. ఆహార నియమములలో జాగ్రత్త అవసరము. నిర్మాణాత్మక కృషికి ప్రోత్సాహము లభిస్తుంది. క్రీడలలో, వేడుకలలో పాల్గొంటారు. శుభకార్యములకు, చర్చలకు అనుకూల కాలము! సిద్ధ గంధముతో నిత్యం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి మంచి జరుగుతుంది.

**2013 : మే** :– సరియైన సమయములో చేపట్టిన పనులను సత్వరమే చేయుట మంచిది.సామరస్యముగా, చతురోక్తులతో సాగే.. మాటలు ప్రసంగములు ఈ మాసములో మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. మీలోని వ్యక్తిగత ప్రతిభ, మంచితనము, కష్టపడి పనిచేసే తత్త్వము ఇవి.. పెద్దలు ఉన్నత స్థానములోని వారి అభిమానమును ఆదరణకు కారణమౌతాయి. క్రమశిక్షణ లోపించకుండుటకై... జాగ్రత్తను వహిస్తారు. సంయమనముతో, నేర్పుతో, అన్ని విషయములను గ్రహించి మీకు ఉపయోగపడే.. అంశములను వ్యక్తులను ఎంచుకుంటారు. సుదూర ప్రాంతములలో నుండి వచ్చే సందేశముల ద్వారా భవిష్యత్‌లో మీకు బాగా ఉపయోగపడే వ్యక్తుల అభిమానము, వారి వైఖరి తెలుస్తుంది. అష్టమూలికా గుగ్గిలంతో నిత్యం ధూపం వేయడం అన్ని విధాలా శ్రేయస్కరం. మీ అంచనాలు అనేక సందర్భాలలో ఫలవంతమవటం వలన ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుంది.

**2013 : జూన్** :– ఆధ్యాత్మిక, సాంస్కృతిక సభా కార్యక్రమములు జీవన గమనములో ప్రత్యక్షముగానో, పరోక్షముగానో చోటు చేసుకుంటాయి. మిత్రుల సహకారముతో.. స్వయముగా నిర్వహించే ధార్మిక కార్యక్రమములకు మరింత ప్రోత్సాహము లభిస్తుంది సంతానము విద్యారంగములో చేస్తున్న కృషికి తగినట్లుగా మీరు వారికి సహకారమును అందించ లేక పోవచ్చును. సహాయపడవలసిన వర్గము వారికి బేషరతుగా గానీ, బహిరంగముగా గానీ మద్ధతును తెలియజేయలేరు. అందరినీ మంచి చేసుకునే ప్రయత్నములలో నిజమైన స్నేహితులను దూరము చేసుకునే అవకాశము ఉన్నది. బంధువుల బలవంతము వలన ఓ శుభకార్యమును వాయిదా వేస్తున్నట్లుగా అంగీకరిస్తారు. ఆర్థిక విషయములు సామాన్యముగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగములు నిరంతర కృషి వలన ఆటంకములు లేకుండా సాగిపోతాయి. “ అపదలు,ఇబ్బందులు ‘ నివురు గప్పిన నిప్పు వలె వృత్తి ఉద్యోగములలో పొంచి ఉన్నవి” అను విషయమును గుర్తిస్తారు. నాగసింధూరమును ధరించండి.

**2013 : జూలై** :– మీతో సాన్నిహిత్యమును పెంచుకొని, మీకు అనుమానము రాకుండా రహస్యములను సేకరించే యత్నములు జరుగుతాయి. జాగ్రత్తలను వహించండి. అంతరంగిక చర్చలు జరిగే చోట క్రొత్త వారికి అవకాశమును ఇవ్వవద్దు. “ మీతో లేని చనువును కల్పించుకొని, అలానే ప్రచారమును చేసికొని, లబ్దిని పొందే వారు దేనికైనా తెగించ గలరని ” గ్రహించండి. ముఖ్య పత్రముల, ఆర్థిక లావాదేవీల వివరముల భద్రతా విషయంలో అజాగ్రత్త వద్దు.వాటిని ఎవరూ ఊహించని చోట భద్రపరచండి. దుష్ ప్రచారాలను పట్టించుకోవద్దు మౌనంగా ఉండటమే మేలు. మీ పై దుష్ప్రచారములు చేయడం వలన ఏ ప్రయోజనం ఉండదని మీ వైరి వర్గమే గ్రహిస్తారు. ఈ విధమైన దుష్ప్రచారాలకు మీ అజాగ్రత్తే కారణం అవుతుంది. ఎవరైనా సరే మేలును ఊరకే చేయరని కాస్త ఆలస్యముగా సమాజము అర్థము చేసుకుంటారు. నిత్యమూ.. నాగ సింధూరమును ధరించండి. కనకధారా స్తోత్రం పఠించండి.

www.mulugu.com

**2013 : ఆగస్టు** :– వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు. ఆహార విషయములో తగు జాగ్రత్తను పాటించ వలసి ఉంటుంది. బంధువులతో కలిసి విందు, వినోదములలో పాల్గొంటారు. కార్యాలయ వ్యవహారములను గురించి స్త్రీ సిబ్బంది జరిపే చర్చలకు హాజరు కావలసి ఉంటుంది. మీ నేర్పుతో ప్రతిభా పాటవములతో ఎదుటి వ్యక్తులను ఆకట్టుకొని, మీ కార్యకలాపములను నెరవేర్చుకుంటారు. నూతన వస్త్రముల కొనుగోలుకు, గృహాలంకరణకు కావలసిన విలువైన వస్తువులకు ధనమును అధికముగా ఖర్చు చేస్తారు. ముఖ్యమైన ఓ వ్యక్తి తన సహకారమునందించుట వలన వ్యాపారమునందు లాభములను చవిచూస్తారు. సంతాన విద్యా విషయముల మీద మీ దృష్టిని కేంద్రీకరిస్తారు. లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయడం మంచిది.

**2013 : సెప్టెంబరు** :–వృత్తి పరమైన అభివృద్ధి విషయములలో సేవకా జనము, స్నేహితులు మీ వేగమును అందుకోలేక ఇబ్బందిని కలిగిస్తారు. గృహ నిర్మాణ కార్యక్రమములు అనుకూలిస్తాయి. వృత్తి ఉద్యోగ పరమైన అభివృద్ధి నిమిత్తము మీ వ్యక్తులను దూర ప్రాంతములకు పంపిస్తారు. నూతన వ్యక్తులతో సంబంధములు మెరుగు పడుట జరుగుతంది. మీరు చేస్తున్న అవిరళ కృషికి కుటుంబ సభ్యుల సహాయ సహకారములు మీరు ఆశించిన మేరకు అందక పోవచ్చును. అనుకున్న పనులు సవ్యముగా జరుగుటకై రాజకీయ నాయకుల చుట్టూ పదేపదే తిరగవలసి వస్తుంది.

సంతానము మీరు చెప్పినట్లు వినక పోవుట వలన...అశాంతి కలుగుతుంది. నిత్యమూ లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయడం శ్రేయోదాయకం. మీకు రావలసిన అనుమతి పత్రములకు, సర్వ విషయ అనుకూలతలకు ఒక స్త్రీ అడ్డుపడవచ్చును.

**2013 : అక్టోబరు**:- సమాజములో పలుకుబడి, గౌరవ-ప్రతిష్ఠలు గల వ్యక్తుల సహకారము లభించుట వలన లాభము చేకూరుతుంది. ఉద్యోగము నందు బదిలీకి పెట్టుకున్న అభ్యర్ధన అనుకూలిస్తుంది. మిత్రుల నుండి మీరు అశించిన సహాయమును పొందగలుగుతారు. సంస్థలలో పనిచేసే వారికి,యజమానులకు లాభము చేకూరు అవకాశములు గోచరిస్తున్నాయి. ఈ మాసములో కుటుంబ సభ్యులతో కలసి సమయమును ఆనందముగా గడుపుతారు. బంధువుల గృహములో జరిగే శుభకార్యములకు హాజరవుతారు. ఆర్ధికముగా పరిస్థితి మెరుగవుతుంది. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి అమ్మ వారిని ఆర్చించుట వలన, సరస్వతీ తిలకము ధరించుట మరింత మంచిది.

**2013 : నవంబరు**:- వాతావరణ మార్పిడి, స్థల మార్పిడి జరిగే అవకాశములు ఉన్నవి. క్రొత్త మిత్రులతో పరిచయములు అధికముగా ఉంటాయి. కొంత మంది ప్రోత్సాహము ఎంతో చైతన్యమును కలిగిస్తుంది. అతిథి మర్యాదలకు గృహ అవసరములకు విలాస వస్తువులను కొనుటకు అధిక ధనమును ఖర్చు చేస్తారు. నీరు, విద్యుత్ సదుపాయములు, గృహాలంకరణలకు ధనమును వెచ్చిస్తారు. దూరపు బంధువుల రాక విందులు సమావేశములు, మిత్రులతో సంప్రదింపులు, ఆనందము నిస్తాయి. నిర్మాణాత్మక పనులకు కొంత ఉత్సాహము మిత్రుల ద్వారా లభిస్తుంది. సహోద్యోగులు, అధికారుల వలన అనుకోని గుర్తింపు లభిస్తుంది. కుటుంబము నందు ఇతరుల అతి జోక్యము ఇబ్బందిని కలిగిస్తుంది. చేపట్టిన పనులు త్వరలో పూర్తి అయ్యే సూచనలు ఉన్నాయి. ఆర్ధిక పరిస్థితి, ప్రోత్సాహకరముగా ఉంటుంది.

**2013 : డిశంబరు** :- సాంకేతిక కారణాల వల్ల ముఖ్యమైన విషయాలు వాయిదా పడతాయి. ఇది మీ మంచికి, అభివృద్ధికి పరోక్షంగా కారణం అవుతుంది. మీరు ఊహించిన వ్యయం అధికం అవుతుంది. బ్యాంకు ఋణాలు సాధించుకుంటారు. ప్రయివేటు వ్యక్తుల నుండి ఆర్ధిక పరమైన ఒత్తిడి రావచ్చు. మీకు రావలసిన ధనం, బిల్లులు, పెట్టుబడులు సమయానికి ఆదుకోలేని పరిస్థితి. మీరు అమితంగా ప్రేమించే వ్యక్తులు (సంతానంకూడా) కీలక సమయంలో ఆదుకుంటారు. అభివృద్ధి పథానికి మరొక మెట్టును మీరు నిర్మించుకో గలుగుతారు. అంతర్గత రాజకీయాలు, దొంగ లెక్కలు స్పష్టత లేని ప్రవర్తన గలిగిన వ్యక్తులు ఇబ్బందులకు గురి చేస్తారు. మీకు సన్నిహితమైన రాజకీయ అధికార దురంధరులు తీవ్ర నిరాశకు గురిచ్చేరు. నిత్యం నాగసింధూరం ధరించండి.

www.mulugu.com